# తెలంగాణ అక్షరం

కరీంనగర్

ఎడిటర్ : కట్ట రాజు

సోమవారం

04.08.2025

దిన పత్రిక



## కౌన్సిలింగ్‌తో వృద్ధుల కేసులు పరిష్కారం

**తెలంగాణఅక్షరం-జగిత్యాల**

కౌన్సిలింగ్ తో వృద్ధుల కేసులు పరిష్కారం.. తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తున్న కుమారులు, కోడళ్లకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం, వెల్మల ప్రకాష్ రావు, పీసీ హన్మంత రెడ్డి, ప్రభాకర్ రావు, రాధ తదితరులు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. దీంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ, బాగోగులుచేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు.


# గ్రామీణ వికాసం బీజేపీతోనే సాధ్యం

- మోడీ ప్రభుత్వ అభివృద్ధి, పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- ఘర్ ఘర్ బీజేపీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గడపగడపకు తీసుకెళ్లాలి
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి పిలుపు




**తెలంగాణఅక్షరం-వీణవంక**

గ్రామీణ వికాసం బీజేపీతోనే సాధ్యమని, మోడీ ప్రభుత్వ అభివృద్ధి, పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఘర్ ఘర్ బీజేపీ (బీజేపీ- ప్రతీ ఇంటికి) కార్యక్రమాన్ని వీణవంక మండలంలోని బేతిగల్ లో ఆ పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణా రెడ్డి మాట్లాడుతూ మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా ఇంటింటికి బీజేపీ-ప్రతీ ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర పార్టీ పిలుపునిచ్చిందని తెలిపారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. మహా సంపర్క్ అభియాన్ విస్తృత కార్యక్రమమని, ఇది కేవలం ఓ ప్రచార కార్యక్రమం కాదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడానికి, బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయివరకు పార్టీని సంసిద్ధం చేయడానికి చేపట్టిన ముఖ్య కార్యాచరణ అని చెప్పారు. ఈ ప్రోగ్రాం ద్వారా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతీ ఇంటికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రస్తుత కాంగ్రెస్, గత బీఆర్ఎస్ ప్రభుత్వాల అవినీతి పాలనను ప్రజల్లో బహిర్గతం చేసేలా, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలను మేల్కొ ల్పేలా.. ప్రజల నుంచి ఆ పార్టీలపై ధిక్కారం వెల్లువెత్తేలా చేసే ఉద్యమంలా చేపట్టాలని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రభుత్వం గొప్పలు చెప్పడం కాదని, ఆ రిజర్వేషన్లు బీసీలకే ఇవ్వాలని, ముస్లింలను కలిపి బీసీలకు ద్రోహం చేస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహారాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గొట్టుముక్కుల సంపత్ రావు, కిషన్, ప్రధాన కార్యదర్శి మాడుగురి సమ్మిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు సిలువేరు గణపతి, రామిడి ఆదిరెడ్డి, జున్నూతుల లింగారెడ్డి, రాజు, దాసరి భాస్కర్, ముత్యాల రవీందర్, మడికొండ వెంకన్న, ఉడుత కుమార్, పెద్ది మల్లారెడ్డి, కొండల్ రెడ్డి, దేవాల్ రెడ్డి, నాని, మధునయ్య, బూత్ అధ్యక్షుడు ఐలయ్య, మడ్డి శ్రీకాంత్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



**మాట్లాడుతున్న కృష్ణారెడ్డి, సంక్షేమ పథకాల కరపత్రం అందజేస్తున్న నాయకులు**



## మున్నూరు కాపులను గెలిపించుకోవాలి



**నవ తెలంగాణ జమ్మికుంట**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ పార్టీలకతీతంగా మున్నూరు కాపు కుల సోదరులను గెలిపించుకోవాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొనగంటి మల్లయ్య, సింగిల్ విండో అధ్యక్షులు పొన్నగంటి సంపత్ అన్నారు. ఆదివారంజమ్మికుంట పట్టణంలో దుబ్బ మల్లన్న దేవస్థానం ఆవరణలో మున్నూరు కాపు కుల బంధువుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పొనగంటి మల్లయ్య, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు ఏ బూసి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు తోట లక్ష్మణ్ , పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల రాజేందర్ లను ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందరరేగా మున్నూరు కాపు కుల బాంధవులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు పొనగంటి సంపత్ , నాయకులు ఆకుల రాజేందర్ పటేల్ పటేల్, పొనగంటి సారంగం, కాసర్ల రాములు, మర్రి అవినాష్, పంతాటి రవీందర్ , మర్రి తిరుపతి, పొనగంటి రవీందర్, పొనగంటి శ్రీధర్ , చంద మహేందర్, ఆకుల పోశయ్య, పూరెల్ల రాకేష్ పాల్గొన్నారు

## సరిపడా యూరియా సరఫరా చేయాలి

**తెలంగాణఅక్షరం-వీణవంక**

వరి నాట్లు వేస్తున్న సమయంలో తగినంత యూరియా రైతులకు సరఫరా చేయకపోవడంతో రైతులు పెద్ద ఎత్తున ఆందోళన గురవుతున్నారని వెంటనే సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని సీపీఎం మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్యూ లైన్ లో నిలబడి ఆధార్ కార్డు జిరాక్స్ ఇస్తేనే ఒక్కో రైతుకు రెండు యూరియా బస్తాలు ఇస్తున్నారని, ఇవి రైతు సేద్యానికి ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. యూరియాతోపాటు ఇతరత్రా రైతుకు ఉపయోగం లేని కాంప్లెక్స్ ఎరువులను అంటగడుతున్నారని విమర్శించారు. ప్రభు త్వం ప్రత్యేక చొరవ తీసుకొని రైతు సేద్యా నికి సరిపడే యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. కృత్రిమ కొరత సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రవి డిమాండ్ చేశారు.